వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 171
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
ఏప్రిల్ 04, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం



2లో..

- అధ్యక్షుడిగా నాగుర్ల, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి
- ది ఫర్టిలైజర్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక



# తెగిపోయి.. తొమ్మిది నెలలు



- భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు
- బొడ్లాడ ప్రజలకు తప్పని తిప్పలు
- కన్నీళ్లు పెడుతున్న రైతన్నలు
- పట్టించుకోని అధికారులు

దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంపై ప్రకృతి ప్రకోపించింది. గత సంవత్సరం జూలైలో కురిసిన భారీ వర్షాలకు ఊరు నుంచి గుట్ట వరకు నిర్మించిన సీసీ రోడ్డు కొట్టుకుపోయింది. ఊర చెరువు నీటి వరద ఉధృతికి సీసీ రోడ్డు రెండుగా చీలిపోయింది. బొడ్లాడ గ్రామానికి ఇతర ప్రాంతాలతో సంబందాలు పూర్తిగా తెగిపోయాయి. దీంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారాయి. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇక్కడి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసేలా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుట్టపై నిర్మించిన మిషన్ భగీరథ స్టోరేజ్ ప్లాంట్ కు వెళ్లాలన్నా, రైతులు తమ పంట పొలాలకు పోవాలన్నా, ఊరు జనం ఊరు దాటి పోవాలన్నా పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. రోడ్డు తెగిపోయి సుమారు తొమ్మిది నెలలు కావస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. అయితే తాము ఓట్లు వేసేది మహబూబాబాద్ ఎమ్మెల్యేకు, రెవెన్యూ అవసరాలు, పోలీస్ స్టేషన్ పరిధి మాత్రం డోర్నకల్ నియోజక వర్గంలోని దంతలపల్లి మండల పరిధిలోకి రావడంతో రెంటికి చెడ్డ రేవడిలా తమ పరిస్థితి మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల నాయకులు, ప్రత్యేక అధికారులు స్పందించి గ్రామం నుంచి గుట్టకు వెళ్లే ప్రాంతంలో కల్వర్టు నిర్మించి కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు. - వరంగల్ వాయిస్, తొర్రూరు



8లో..

## మెరుగైన వైద్యం అందించాలి

- రోగులకు డాక్టర్లపై నమ్మకం కల్పించాలి
- వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

## పుష్-పుల్‌ను.. వరంగల్ నుంచి నడపండి

- రైల్వే మంత్రిని కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ప్రయాణికుల సౌకర్యార్థం బోగీల సంఖ్య పెంచాలని వినతి



8లో..




WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, ఏప్రిల్ 04, 2025

# ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నాం..


- అన్ని జిల్లా కేంద్రాల్లో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు
- పరిశ్రమల రాకతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్ బాబు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు పరిశీలించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను ఎప్పటికప్పుడు గుర్తించి దశల వారీగా రెండు లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

**భారీ స్పందన..**

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు భారీ స్పందన లభించిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులోను ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళాలో వివిధ కంపెనీలు ఐదు వేలకుపైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.







# అభివృద్ధి పనులు చేపట్టండి

- పార్క్ లో స్థానికులకు ఉద్యోగావకాశాలు
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**వరంగల్ వాయిస్, పరకాల :** కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పనుల పురోగతిపై వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, కేఆర్ నాగరాజు, సీపీ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలతో కలిసి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు.
కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌లోని ఇండస్ట్రీల్లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు గాను స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా నైపుణ్యం కల్పించి నియమించు కోవాలని సూచించారు. యంగ్ వన్, గణేష ఈకో టెక్స్టైల్స్ కంపెనీల ద్వారా నిర్వహణ గురించి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) డైరెక్టర్ ధరణికాంత్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్ అండ్ ఆర్ లేఔట్ లో పట్టాలిచ్చిన 863 రైతులకు వారి అభ్యర్థన మేరకు 50 గజాల నుండి 75 గజాలకు అందించుటకు టిజిఐఐసి ద్వారా అదనంగా రెండు ఎకరాల భూమి కేటాయించినందున వెంటనే తిరిగి లే అవుట్ ప్లాట్లు చేసి రాజీవ్ గాంధీ టౌన్ షిప్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరకాల నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోనీ మహిళకు గీసుగొండ సంగేమ్ మండలాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల ద్వారా 51 బ్యాచెస్ లను ఏర్పాటు చేసి 17 17 మహిళలకు శిక్షణ కల్పించి శిక్షణ పూర్తి చేసుకున్న 82 మంది మహిళలకు మంత్రించేతుల మీదుగా ఈరోజు దృవపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తనాజీ వాకడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు కైటెక్స్ యంగ్ వన్ గణేశా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ శివనగర్ లోని ది ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల అథారిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సభ్యులు సదానందం, వెంకట్రావు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు, కోశాధికారిగా బొద్దిరెడ్డి నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన కమిటీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీలర్స్ కార్యవర్గం సహాయ సహకారాలతోనే అన్ని పనులను పూర్తి చేశామన్నారు. సభ్యుల సహాయ సహకారాలు ఇలానే ఉండాలన్నారు. డీలర్స్ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగరాజు అసోసియేషన్ ఆర్థిక లావాదేవిలను వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల నుంచి సుమారు 500 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉదయం మిత్రమండలి కార్యాలయం ఏర్పాటు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్, వరంగల్ కార్యాలయాన్ని శుక్రవారం అధ్యక్షుడు దాసరి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కన్నా పరుశరాములు, కోశాధికారి అచ్చుత రఘునాధ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విషయంలో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో అసోసియేషన్ ముందుకు సాగుతుందని వివరించారు. అందులో భాగంగానే సొసైటీని రిజిస్టర్ కూడా చేసినట్లు వెల్లడించారు. దీనికోసం ప్రత్యేకంగా బ్యాంక్ అకౌంట్, ప్రత్యేకంగా సెల్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకనుంచి ప్రతి సభ్యుడు చెల్లించే




డబ్బులను బ్యాంక్ అకౌంట్ కు చెల్లించడం ద్వారా జమా, ఖర్చు లెక్కలు పాదర్శకంగా ఉంటాయని వెల్లడించారు.

# కేంద్ర ప్రభుత్వానికి ఉపాధి కూలీల సమస్యలు పట్టవా?

**■ కూలీ రేట్లను పెంచాలని డిమాండ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీల పరిస్థితిపై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ) జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. ప్రతి సంవత్సరం బడ్జెట్లో గ్రామీణ ఉపాధి నిధుల్లో కోత విధించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధానాలు అమలు చేయడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగాయని, దీంతో సామాన్య ప్రజలు కొనలేని, తినలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా కనీస వేతనాన్ని రూ.700గా నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ, గత సంవత్సరం రూ.300 ఉన్న కూలీని కేవలం రూ.7 పెంచి రూ.307గా నిర్ణయించడం తీవ్రంగా నిరాశపరిచిందన్నారు. అంతే కాకుండా, ఈ పెరిగిన కూలీ కూడా చాలా చోట్ల అమలులోకి రాకపోవడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కూలీ రూ.150 నుంచి రూ.200కే పరిమితమవుతోందని వెంకట్రాములు తెలిపారు. ఉపాధి కూలీలు తమ వేతనాన్ని నెల నుంచి రెండు నెలల పాటు కూడా పొందలేకపోతున్నారన్న ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని కూలీతో కుటుంబాలను పోషించలేకపోతున్న కార్మికుల బాధలు చెప్పనివని, మండుటెండల్లో పని చేస్తున్న వారికి కనీస సదుపాయాలు కూడా కల్పించకపోవడం దారుణమని విమర్శించారు. కనీసం వారానికి ఒకసారి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకొని, కూలీ రేట్లను సమర్థవంతంగా పెంచాలని వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, పర్వతగిరి:** మండలంలోని జమాల్‌పూర్ గ్రామ పంచాయతీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీఓ ఎం.శంకర్ నాయక్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి జి. రాజేష్ మరియు కార్యదర్శి పి. దివ్య సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారులకు బేస్‌మెంట్ స్థాయికి అవసరమైన నిధులు త్వరలోనే మంజూరు చేయబడతాయని హామీ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులను కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సుందర్ రాజ్ యాదవ్ కుమార్తె నిశ్చితార్థం



**హనుమకొండ, వరంగల్ వాయిస్:** కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మాస్టర్ జీ కళాశాల అధినేత సింగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమం హనుమకొండ హంటర్ రోడ్డులోని కోడెం కన్వెన్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు వద్నాల నరేందర్, బచ్చు ఆనందం, వైద్యం రాజగోపాల్, శేఖర్, వేణు, రఘువీర్ తదితర ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా రెహ్మాన్ నియామకం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్‌గా కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన సహాయ ఆచార్యులు రెహ్మాన్ నియమితులయ్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఆయనకు నియామక ఉత్తర్వుల కాపీని అందజేశారు. వెంటనే రెహ్మాన్ తన అధికార బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది రెహ్మాన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సన్నబియ్యంలో కేంద్రం వాటానే అధికం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో అధిక వాటా కేంద్రానిదేనని మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం "గరీబ్ అన్న కళ్యాణ్ యోజన" పథకం క్రింద దేశవ్యాప్తంగా 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యంతో పాటు గోధుమలు సరఫరా చేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తామే సన్న బియ్యం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని ఎద్దేవా చేశారు. రేషన్ కార్డులపై ప్రధాని మోడీ ఫొటో ముద్రించాలని డిమాండ్ చేశారు. నేటి యువత శివాజీ, వీరసావర్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు.

## బాటసారుల దాహాన్ని తీర్చడం అభినందనీయం

**➲ 11 ఏళ్లుగా చలివేంద్రం ఏర్పాటు, మజ్జిగ పంపిణీ**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాశిబుగ్గ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కాశిబుగ్గ వర్తక సంఘం అధ్యక్షులు గుండేటి కృష్ణమూర్తి, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత–భాస్కర్, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా మజ్జిగను కూడా పంపిణీ చేశారు. లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం అధ్యక్షులు వంగరి రాంప్రసాద్ మాట్లాడుతూ, గత 11 ఏళ్లుగా ప్రతి ఎండాకాలం చలివేంద్రాన్ని 80 రోజుల పాటు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. ఎన్నారై దంపతులు రామనాథం రఘు కిషోర్–ప్రవీణ సహకారంతో ఫ్రిడ్జ్ ద్వారా మినరల్ చల్లని నీటిని ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు అందిస్తున్నామని చెప్పారు. అలాగే, దాతల సహకారంతో ప్రతి మధ్యాహ్నం మజ్జిగ పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం కార్యవర్గం ప్రతి రోజు ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి, మండల శ్రీరాములు, వడిచెర్ల సదానందం, గుళ్లపల్లి రాజ్ కుమార్, సాంబారి మల్లేశం, ఓరుగంటి కొమురయ్య, మండల సురేష్, దుస్స కృష్ణ, వేముల నాగరాజు, దాసి శివకృష్ణ, క్యాతం రవీందర్, ఖ్యాతం శ్రీనివాస్, గాజుల రాజేష్, మామిడాల సతీష్, కట్టర్ బండారి లక్ష్మణ్, గోనే సతీష్, గాదె జగన్, మండల చంద్రశేఖర్, కానుగంటి పవన్ కుమార్, వంగ ఐలయ్య, కోటా నరేష్, ఆడపు పాపయ్య తదితరులు, కాశిబుగ్గ వర్తక సంఘం, లక్ష్మీ గణపతి సహకార సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి:** మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజనీ తల్లి బండి సారమ్మ ఇటీవల బైరాన్ పల్లి గ్రామంలోని తమ నివాసంలో మృతిచెందిన నేపథ్యంలో శుక్రవారం ఆమె దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు హాజరై, ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతపాక సునీత, మండల మహిళా అధ్యక్షురాలు జోరికపుల బత్తుల స్వాతి, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, రామంచ ఐలయ్య, యూత్ నాయకులు జట్టి యుగేందర్, మంద రాజు, నితిన్ రెడ్డి, తంగేళ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన విద్యార్థి




**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** జాతీయస్థాయిలో జరిగిన మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థి సహస్ర దీపాలని పాత్ పెండర్ స్కూల్ యాజమాన్యం అభినందించారు. సహస్ర తల్లిదండ్రులు మాట్లాడుతూ సహస్ర చిన్నప్పటి నుంచి తెలివైన విద్యార్థిని గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని అలాగే ముందు భవిష్యత్తులో సహస్ర సాధన ప్రోత్సహించడం జరిగిందని తమ కూతుర్ని ఐఏఎస్ ఆఫీసర్ చేయాలనే విషయంలో అన్ని విషయాల్లో అండదండగా ఉండి ముందుకు సాగించడానికి ముందు ఉండి నడిపిస్తున్నామని సహస్ర తండ్రి శ్రీరామ్ భూపాల్ తెలిపారు.

## చిరుధాన్యాలతో చిన్నారులకు చిరుతిళ్లు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆహారంలో పోషక విలువలున్న ఆహార పదార్థాలను తీసుకోవడం ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన జీవనశైలికి ఆధారం అవుతుందని చింతగట్టు మహర్షి గోశాల స్థాపకులు సర్జన రమేష్ గురూజీ అన్నారు. శుక్రవారం హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో ఏర్పాటు చేసిన రికార్డ్ మిల్లెట్ హబ్ చిరుధాన్యాల ఉత్పత్తి, విక్రయ కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకుంటే అనారోగ్య సమస్యలు దగ్గరకి రావు. చిరుధాన్యాలు ఆరోగ్యానికి వరంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. మిల్లెట్ కుకింగ్ ఎక్స్‌పర్ట్ కుసుమ కవిత, మిల్లెట్ కల్టివేటర్ కుసుమ సురేష్ దంపతులు మాట్లాడుతూ, "పదిమందికి ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలన్న ఆలోచనతో ఈ కేంద్రాన్ని ప్రారంభించాం. చిన్నారుల్లో ఆరోగ్యపట్ల అవగాహన పెంచేందుకు 'చిరుధాన్యాలతో చిన్నారులకు చిరుతిళ్లు' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్నాం" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ విక్రయశాలలో దాదాపు 150 రకాల చిరుధాన్యాల ఉత్పత్తులు లభ్యమవుతాయి" అని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ కాలనీ అసోసియేషన్ బాధ్యతదారులు, శ్రీ హర్షిత్, శ్రీ వత్సవ్, శ్రీమతి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## భాష్పాంజనేయ స్వామి దేవాలయానికి శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ



**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్ :** శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ శుక్రవారం ఉదయం 12:00 గంటలకు వరంగల్ లోని పోచమ్మ మైదానంలో గల శ్రీ ఆనంద భాష్పాంజనేయ స్వామి దేవాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్వామిజీని ఘనంగా స్వాగతించారు. మంగళ వాయిద్యాల నడుమ స్వామివారిని మహిళలు మంగళహారతులతో స్వాగతించగా, భక్తులు పూలతో వీధి మార్గమంతా అలంకరించి ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం స్వామిజీ స్వయంగా శ్రీ ఆనంద భాష్పాంజనేయ స్వామి విగ్రహానికి పూజలు నిర్వహించి భక్తులకు అనుగ్రహ భాషణం ఇచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు శిరీష శ్రీమాన్, గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, దామెర సర్వేషం, బిళ్ల శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోరంట్ల రాజు, చాగంటి శ్రీనివాస్, కరాటే ప్రభాకర్, లింగమూర్తి, బండి సురేందర్, ఇమ్రాన్, క్యాతం వేణు, ముస్లిం మైనారిటీ నాయకుడు మస్తాన్, హనుమాన్ వ్యాయామశాల నిర్వాహకులు సోమరాతి సుధాకర్, బస్వరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను స్వయంగా శ్రీ బస్వరాజు సారయ్య పర్యవేక్షించారు. భక్తుల విశేష హాజరుతో కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సుసంపన్నంగా జరిగింది.

## లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం దుర్గంపేట కాంగ్రెస్ నాయకులు కూనమల రవీందర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణి ప్రంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కునమల్ల రవీందర్, పంచాయతీ సెక్రటరీ సుకన్య, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు,మాజీ ఉప సర్పంచి, మాజీ ఎస్సారెస్పీ చైర్మన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సన్న బియ్యం లబ్దిదారులు పాల్గొన్నారు.

## డీసీఓను కలిసిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మంచిర్యాల జిల్లా నుంచి హనుమకొండ జిల్లాకు నూతన డీసీఓగా బదిలీపై వచ్చి పదవీ బాధ్యతలు చేపట్టిన బొక్క సంజీవరెడ్డిని శుక్రవారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శాయంపేట పీఏసీఎస్ సంఘానికి మీవంతు సహకారాలు అందించి సంఘం బలోపేతానికి తోడ్పడాలని కోరారు. దీనికీ డీసీఓ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## “జై బాపు, జై భీమ్, జై సంవిధాన్” పరిరక్షణ యాత్ర

■ పాల్గొన్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు




**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** భారతదేశ రాజ్యాంగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం, ఆవశ్యకతను అవగాహన కల్పించడమే లక్ష్యంగా “జై బాపు, జై భీమ్, జై సంవిధాన్” నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను హసన్‌పర్తి మండలంలోని కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లి, అర్వపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్‌సభ సభ్యులు రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జరిగింది. ఈ పాదయాత్రకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి నేతృత్వం వహించారు. ప్రధాన అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. మల్లారెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాదయాత్రలో పాల్గొంటూ రాజ్యాంగ పరిరక్షణపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ “భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పాదయాత్ర చేపట్టాం. పేదలు, బలహీన వర్గాల ఆశయాలు నెరవేరకపోతున్నాయి. ప్రధానికి పేదల కంటే పెద్ద కార్పొరేట్లు ముఖ్యమవుతున్నారు. రాజ్యాంగం కేవలం పుస్తకం కాదని, అది అంబేద్కర్, గాంధీ, పూలే వంటి మహనీయుల ఆలోచనల సమాహారం. కానీ బీజేపీ పార్టీ పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని కొవ్వొచ్చే ప్రయత్నం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలి. అంబేద్కర్ భావజాలంతో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్లపల్లి తిరుపతి, పీఎస్‌సీ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, మేరుగు రాజేష్, పల్లె దయాకర్, గౌరీ రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ కేతపాక సునీత, మదన్ గౌడ్, పుట్ట తిరుపతి, హసన్‌పర్తి సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిగుళ్ల సురేష్, మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, బత్తుల స్వాతి, సాంబయ్య, గాజు కొమరయ్య, మొగిలి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామంచ దయాకర్, చంటి రెడ్డి, నక్క రవి, మౌలానా అన్వర్, గుండ ప్రభాకర్, పంజాల రాకేష్, పిట్ట భవాని, యుగేందర్ భగత్, గౌడ్ గ్రామ, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం డబ్బులు చెల్లించాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** అభయ హస్తం పథకంలో కట్టిన డబ్బులను మహిళలందరికీ తొందరగా వారి అకౌంట్లలో మిత్తితో కలిపి ప్రభుత్వం జమ చేయాలని బీజేపీ బూత్ కమిటీ సభ్యుడు బాసని నవీన్ ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ పథకంలో మహిళలు డబ్బులు కట్టి దాదాపు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో పథకంలో కట్టిన మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్వరితగతిన చెల్లించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్:** ధర్మసాగర్ గ్రామానికి చెందిన యువకుడు ఆవుల మల్లేష్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. గురువారం రాత్రి, నేషనల్ హైవే వద్ద ఉన్న ఎల్కుర్తి క్రాస్ రోడ్డులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆయన ప్రయాణిస్తున్న సమయంలో అప్రమత్తత కోల్పోయి సెంట్రల్ లైటింగ్ స్తంభాన్ని ఢీకొని రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీన్ని గమనించిన వాహనదారులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తక్షణమే ఎంజీఎం ఆసుపత్రికి తరలించినా, అప్పటికే మల్లేష్ మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మల్లేష్‌కు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**వరంగల్ వాయిస్, గణపురం :** భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపు, జై భీం, జై సంవిధాన్ లో భాగంగా శుక్రవారం గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీజీ, బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ పీఠికలకు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్, కార్యక్రమ మండల ఇంచార్జి పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీపీకాటారం, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేంపటి భువన సుందర్ మాట్లాడారు. గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోతరాజు సురేష్, గాంధీనగర్ గ్రామ మాజీ తాజా సర్పంచ్ మాదం మమత సుధాకర్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు మేడిపల్లి రాజు, కర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కస్తూరి కుమారస్వామి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

# మే 20న జాతీయ సమ్మె

➲ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

➲ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు మే 20న జాతీయ సమ్మెకు పిలుపునిచ్చాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని సుందరయ్య భవన్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జే వెంకటేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఈ లేబర్ కోడ్‌లను రాష్ట్ర ప్రభుత్వం అనధికారికంగా అమలు చేస్తోందని ఆరోపించారు. కార్మికులకు 8 గంటల పనికి బదులుగా 12 గంటల పాటు తక్కువ వేతనాలపై పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పైగా ఈఎస్ఐ, పీఎఫ్ వంటి హక్కులు లేకుండా దోపిడీ జరుగుతోందని ఆయన విమర్శించారు. గౌరవ వేతనం పేరుతో స్కీం వర్కర్లకు తక్కువ జీతాలు ఇచ్చే తతంగాన్ని ఖండించారు. కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తే, ప్రభుత్వం పోలీసు దళాల ద్వారా అణచివేస్తోందని తెలిపారు. ఈ విధానం తక్షణమే మారాలని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాల్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6న బీటీ రణదీవే వర్ధంతి, ఏప్రిల్ 8–10న సామాజిక సంఘీభావ నిధి సేకరణ, ఏప్రిల్ 10న విమల రణదీవే జయంతి, ఏప్రిల్ 11న మహాత్మా ఫూలే జయంతి, ఏప్రిల్ 12న రాష్ట్ర స్థాయి సెమినార్, ఏప్రిల్ 13న బైక్ ర్యాలీలు, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కార్మిక వర్గాన్ని ఆయన కోరారు. అలాగే మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఉత్సవంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, మెట్టు రవి, పెండ్యాల రవి, ఎన్. రజిత, జనగాని శ్వేత, శ్రీవాణి, జమున, సమ్మక్క, రవికుమార్, రాంచందర్, యాస బాబు, కళావతి, మహేష్, శోభ, మంద మల్లేశం పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## ➲ గట్లకానిపర్తిలో నిర్మాణ పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రజల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా, రాహుల్ గాంధీ ఇచ్చిన “జై బాపు, జై భీమ్, జై సంవిధాన్” నినాదంతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పాదయాత్రలో పాల్గొన్నారు. శుక్రవారం గట్లకానిపర్తి గ్రామంలో విక్టర్ యూత్ అధ్యక్షుడు బొమ్మకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే రైస్ మిల్లు నుంచి అంబేద్కర్ కూడలి వరకు పాదయాత్ర చేసి, అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – “రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు, అది అంబేద్కర్, గాంధీ, పూలే వంటి మహనీయుల ఆలోచనల సారసంగమని” చెప్పారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ విలువలను దెబ్బతీయాలని చూస్తుందని, అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనుందని ఎమ్మెల్యే జీఎస్సార్ తెలిపారు. గ్రామంలో అధికారులూ, కాంగ్రెస్ నాయకులుతో కలిసి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ “ఇది ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం. ఇంటి స్థలం ఉన్న అర్హులైన వారికి రూ. 5 లక్షలతో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. ఇంటిలేని నిరుపేదలు తప్పకుండా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి” అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు అందించారని, గత ప్రభుత్వాలు పేదలను మోసం చేశాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, మాజీ జడ్పీటీసీ చెల్ల చక్రపాణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలెపెల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మారెపల్లి రవి బుజ్జన్న, నాయకులు అబ్బు ప్రకాష్ రెడ్డి, బుచ్చిరెడ్డి, బొమ్మకంటి చంద్రమౌళి, బత్తిని సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

## ■ జగ్గయ్యపేటలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాదయాత్ర



**వరంగల్ వాయిస్, కొత్తపల్లిగోరి/రేగొండ:** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమై జగ్గయ్యపేట గ్రామంలో “జై బాపు –జై భీమ్–జై సంవిధాన్” నినాదంతో పాదయాత్ర జరిగింది. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ బస్టాండ్ సెంటర్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, “భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు, అది మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆలోచనలపై నిర్మితమైన పవిత్ర గ్రంథం,” అని తెలిపారు. ప్రధాని మోదీకి పేదల కంటే బడా బాబులు ముఖ్యం కావడం వల్ల, పేదలు, బలహీన వర్గాల ఆకాంక్షలు నెరవేరడం లేదని ఆరోపించారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం ఖండించేందుకు చూస్తోందని, అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారని విమర్శించారు. గ్రామ, మండల స్థాయిలో రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించేలా ఈ ఉద్యమాన్ని విస్తరించాలన్న ఆకాంక్షను ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను అమలు చేసే సమయం ఇదేనని హితవు పలికారు. అలాగే, “ఇందిరమ్మ ఇండ్లు” పథకం గురించి మాట్లాడుతూ, “ఇది ప్రజా ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక పథకం. ఇంటి స్థలం ఉన్న అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల విలువైన ఇల్లు మంజూరు చేయనుందని అన్నారు. గత పదేళ్లలో గత ప్రభుత్వం ఈ విషయంలో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతమైందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నేతలు పాల్గొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, ముద్దమల్ల రవి, నాయినేని సంపత్ రావు, గుటోజు కిష్టయ్య, పొనుగోటి వీరబ్రహ్మం, లెంకలపల్లి రవి, పాత పెల్లి సంతోష్, నడిపెల్లి వెంకట్ రావు, పున్నం లక్ష్మి రవి, మైస సుమలత, బోయిని సమ్మయ్య, కోయిల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



## ➲ ఈ నెల 5 నుంచి శ్రీ గోవిందరాజుల స్వామి జాతర

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రసిద్ధిగాంచిన వరంగల్‌లోని శ్రీ గోవిందరాజుల స్వామి దేవస్థానంలో ఈ నెల 5 నుంచి 26 వరకు అంగరంగ వైభవంగా జాతర బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, కార్పొరేటర్ చింతాకుల అనిల్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, చింతాకుల సునీల్ భాష, పాక సదానందం, కొమ్ము రాజకుమార్, ఇప్ప ఆదినారాయణ, ఇనుగాల శరత్, ఎర్రం కమల్, పొలెపాక యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. గోవిందరాజుల స్వామి ఆలయ ఈవో మిట్టపల్లి భాస్కర్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మారి పెల్లి సంజీవరావు, గూడ శారద, గుల్లపల్లి రామకృష్ణ, సర్దార్ జస్వీర్ సింగ్, దౌడు నాగరాజ్, గూడ రమ్య, శ్రీదేవి, గీతాశ్రీలు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, చింతాకుల అనిల్ మాట్లాడుతూ కొండా దంపతుల ఆదేశానుసారం, వారి నాయకత్వంలో గోవిందరాజుల స్వామి రథోత్సవం ఎంతో వైభవంగా జరుగుతోందని తెలిపారు. చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన ఈ దేవాలయం అభివృద్ధి మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు నాయకత్వంలో జరుగుతుందని పేర్కొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందించడం లక్ష్యం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు హనుమకొండ 29వ డివిజన్‌లో నగర మేయర్‌తో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలందరికీ అందుబాటులో ఉండే విధంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లే, ఉగాది సందర్భంగా ఈ పథకాన్ని సీఎం లాంఛనంగా ప్రారంభించారని చెప్పారు. రామన్నపేటలో ఈ కార్యక్రమం ప్రారంభించామని వివరించారు. దేశంలో తొలిసారిగా రేషన్ కార్డు ఉన్న వారికి ఉచితంగా సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండబోతోందని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చడమే తమ ప్రాధాన్యత అని, అందుకే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి తెలిపారు. శుక్రవారం కరీమాబాద్ సెక్టార్ ఉర్సు సుభాష్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ బత్తిని సునీత ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ, బాల్యంలోనే పిల్లలకు మంచి ఆహార అలవాట్లు నేర్పించడంతో పాటు పరిశుభ్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా అవసరమని, లేకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఆహారాన్ని సరైన రీతిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, వారి తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# వాణి విద్యానికేతన్ విద్యార్థుల ప్రభంజనం



**వరంగల్ వాయిస్, రేగొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ ఆర్ఎస్ గురుకుల పాఠశాలల 2025–26 విద్యాసంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశాల మొదటి విడతలో రేగొండ మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ విద్యార్థులు గణనీయమైన విజయం సాధించారు. ఈ మొదటి విడతలో మొత్తం 15 మంది విద్యార్థులు సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గాజర్ల తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ విజయానికి ప్రధాన కారణం విద్యార్థుల కృషితో పాటు, పాఠశాల వారు అందించిన ప్రత్యేక తరగతులు, క్రమశిక్షణ, ప్రోత్సాహమేనని ప్రధానోపాధ్యాయుడు సర్వు రజిన్ కుమార్ పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, సీట్లు పొందలేని విద్యార్థులు నిరాశ చెందకుండా రెండవ విడత ఫలితాల కోసం నిరీక్షించాలని వారు సూచించారు.

# పెద్దమ్మతల్లి చల్లగా చూడాలి..

## ఘనంగా పెద్దమ్మ తల్లి దశాబ్ది ఉత్సవాలు

## ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రజలను పెద్దమ్మతల్లి చల్లగా చూడాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు  స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరిగి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాస్ రావు, స్థానిక ఎంపీటీసీ ఆయిలీ శ్రీధర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, ముదిరాజ్ కుల పెద్దలు,  వివిధ పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ భాషాభివృద్ధికి కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** జాతీయ ఐక్యతను బలపరిచే హిందీ భాషను ప్రతి విద్యార్థికి నేర్పించడం ద్వారా భాషాభివృద్ధికి కృషి చేయాలని ఎస్‌సీఈఆర్టీ హిందీ విభాగం అధ్యక్షులు సయ్యద్ మతిన్ అహ్మద్ అన్నారు. హనుమకొండ జిల్లాలో పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి హిందీని చదవడమే కాకుండా రాయడం, మాట్లాడడం లోనూ నిపుణులుగా మారేలా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ బోధనలో వినూత్న పద్ధతులను అవలంబిస్తూ శిక్షణ పొందాలన్నారు. కార్యక్రమం అనంతరం ఈ సంవత్సరం పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు, మ్యూచువల్ బదిలీల ద్వారా ఇతర జిల్లాలకు మారిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే కోర్సు డైరెక్టర్ లష్కర్ బజార్ ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జగన్, హిందీ రిసోర్స్ టీచర్లు గౌస్ పాషా, భూమ్‌లింగం, రెహమాన్, తిరుపతయ్యలను కూడా హిందీ ఉపాధ్యాయుల తరపున ఎఫ్.ఎస్. అలీ తదితరులు సన్మానించారు. హిందీ ఉపాధ్యాయులు ఆర్. లక్ష్మణ్ సుధాకర్, మేరుగు అనురాధ, చిత్రలేఖ, శ్రీదేవి, ముజీబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మౌంటైనింగ్ క్యాంపుకు ఎన్సీసీ కేడెట్లు



**వరంగల్ వాయిస్, వరంగల్** : స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సీసీ ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూపు నుంచి ఐదుగురు ఎన్సీసీ కేడెట్ జాతీయ మౌంటైనింగ్ క్యాంపుకు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. కోట.భాగ్యలక్ష్మి జూనియర్ అండ్ ఆఫీసర్, శివాని ఆర్ ఎ,బి  సాయి గణేష్ రఘు , యండి.సోహెల్ , బి.కౌశిక్ ఐదుగురు వెళ్ళినట్లు వీరు ఈనెల 7న వెళ్లి  20న తిరిగి వరంగల్ కు వస్తారని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రెటరీ ఎన్ .వినయ్ కుమార్ ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ ,ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ వారు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, కాడెట్స్ పాల్గొన్నారు.

# మెడికవర్‌లో క్లిష్టమైన చికిత్స విజయవంతం

## ■ ముకుందా చారికి జీవం పోసిన వైద్యులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మెడికవేర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగంలో 77 ఏళ్ల మమిడపల్లి ముకుందా చారి తీవ్ర గుండెపోటుతో చేరారు. వైద్యులు పరీక్షించిన అనంతరం, ఆయనకు తీవ్రమైన ఇన్ఫీరియర్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్, తీవ్రమైన లెఫ్ట్ వెంట్రికులర్ ఫెయిల్యూర్, కార్డియోజెనిక్ షాక్ (Killip Class IV) ఉన్నట్లు నిర్ధారణ అయింది. పలు ఇతర హాస్పిటల్స్‌ను సంప్రదించినా, ఆ ఆసుపత్రులు ఆపరేషన్ చేయడానికి వెనకడుగు వేసిన నేపథ్యంలో, మెడికవేర్ హాస్పిటల్స్‌లో డాక్టర్ షఫీ పాలగిరి సాహసోపేతంగా గుండెకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ప్రొసీజర్‌ను చేపట్టి ఆయనకు కొత్త జీవం పోశారు. ఈ సందర్భంగా డాక్టర్ షఫీ మాట్లాడుతూ ముకుందా చారి కేసు చాలా క్లిష్టమైనది. ఆయనకు ట్రిపుల్ వెసెల్ డిసీజ్ ఉంది. ఆర్ సీఏ 100 శాతం అడ్డంకి, ఎల్ సీఎక్స్ 80శాతం అడ్డంకి, ఎల్ఏడీ 70–80 శాతం స్టెనోసిస్, కుటుంబ సభ్యులు సీఏబీజీ (బైపాస్ సర్జరీ)కు అంగీకరించకపోవడంతో, అత్యవసరంగా పీటీసీఏ (పెర్క్యుటేనియస్ ట్రాన్స్‌లూమినల్ కరోనరీ యాంజియోప్లాస్టీ) చేయాల్సి వచ్చింది. ఎల్ఏడీకి 1 డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్ అమర్చాం. ఆర్సీఏలో సీటీఓను తెరిచి, ఎల్ సీఎక్స్ లో రక్తప్రసరణ పునరుద్ధరించేందుకు డ్రగ్ ఎలుటింగ్ బలూన్ వాడాం." ఆపరేషన్ సమయంలో రోగి పరిస్థితి మరింత విషమించడంతో మూడు సార్లు సీపీఆర్ చేయాల్సి వచ్చింది. స్థిరమైన ప్రగతిని చూస్తూ, ఐసోట్రోపిక్ మెడికేషన్స్ తగ్గించారు. అయితే డిశ్చార్జ్ కు ముందు రాత్రి మళ్లీ గుండెపోటు రావడం, బీపీ పడిపోవడం, వెంట్రిక్యులర్ టాకికార్డియా (వీటీ) రావడంతో, తక్షణమే ఆంజియోగ్రఫీ నిర్వహించాల్సి వచ్చింది. మూడూ రక్తనాళాలు



మళ్ళీ మూసుకుపోయాయన్నారు. ఆర్ సీఏ స్టెంట్ థ్రాంబోసిస్, ఎల్ఏడీ, ఎల్ సీఎక్స్ పూర్తిగా మూసుకుపోయాయి. కార్డియాక్ అరెస్ట్ రావడంతో వెంటనే టెంపరరీ కార్డియాక్ పేస్ మేకర్ అమర్చారు, అలాగే వెంటిలేటర్, ఇనోట్రోపిక్ సపోర్ట్ అందించారు. మళ్లీ పీటీసీఏ చేసి, ఆర్సీఏ, ఎల్ఏడీలో స్టెంట్ థ్రోంబస్ ను తొలగించేందుకు 12–13 సార్లు థ్రోంబస్ ఆస్పిరేషన్ చేయాల్సి వచ్చింది. ఎల్ సీఎక్స్ లో –3 జనరేషన్ స్టెంట్ అమర్చారు. ప్రొసీజర్ సమయంలో మళ్లీ 3–4 సార్లు వీటీ రావడంతో డిఫిబ్రిలేటర్ ద్వారా రోగిని కాపాడగలిగారు. అంతర్జాల ఐసీయూ బృందం, డాక్టర్ శ్రవణ్ రాంపెల్లి, ఇతర అత్యవసర విభాగ నిపుణులు, నర్సింగ్ సిబ్బంది సమిష్టిగా చక్కటి సమన్వయంతో ఈ అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొన్నారు. హిమోడైనమిక్ స్థిరీకరణ, థ్రోంబోలైసిస్ చికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. మార్చి 7 నుంచి మార్చి 31 వరకు సుమారు నెల రోజుల హాస్పిటల్‌లో చికిత్స అనంతరం, ముకుందా చారిని ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు. వయోభారం, పునరావృత కార్డియాక్ అరెస్టులు వంటి సవాళ్ల మధ్య ఈ చికిత్స విజయవంతం కావడం మా ఆసుపత్రి ఆధునిక వైద్య సదుపాయాలకు, డాక్టర్ల బృందం అంకిత భావానికి నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు.

# భగవంతుడి నామ స్మరణతో సర్వం సిద్ధిస్తాయి



- దత్త క్షేత్రంలో సభా మండపానికి భూమి పూజ
- హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కుడా చైర్మన్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సకల శక్తి వంతమైన భగవతుండి నామం స్మరణ తో సర్వం సిద్దిస్తాయని అవధూత దత్త పీఠధిపతి పరమ హంస పరివ్రజాక్ చార్య వర్య శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్ద స్వామీజీ అన్నారు. వరంగల్ నగరంలో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన కార్యక్రమంతో పాటు శ్రీ వరద దత్త క్షేత్రంలో ఏర్పాటు చేసిన శ్రీ గణపతి సచ్చిదానంద సభా మండపం భూమి పూజ కార్యక్రమానికి.. విచ్చేసిన శ్రీ స్వామీజీ గురువారం రాత్రి దత్త క్షేత్రం చేరుకున్నారు స్వామీ వారికి ఆశ్రమం ట్రస్ట్ సభ్యులు భక్తులు.. ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.. శనివారం ఉదయం 8 గంటలకు దత్త క్షేత్రంలో నూతన సభా మండపానికి శ్రీ స్వామీజీ భూమి పూజ నిర్వహించారు ఆశ్రమం నిర్మాణం పూజలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామి రెడ్డి ఈ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆశ్రమం భగవంతుడీ నిలయం అని ఆశ్రమం నిర్మాణంలో మనం పాలు పంచుకోవడం ఎంతో పుణ్యధాయకమని అన్నారు. సాయంత్రం లోక కళ్యాణం కోసం శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో గ్రహ కూటమి నుంచి ఎలాంటి బాధలు కలుగకుండా నక్షత్ర యుక్త నవగ్రహ మహ యాగం అందరికి శాంతి కలగాలని శ్రీ స్వామీజీ సన్నిధిలో నిర్వహించారు. అనంతరం స్వామీజీ పూర్ణ హారతి చేశారు. అనంతరం భక్తులు కు తీర్ద ప్రసాదం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు, డాక్టర్ కాంటెమ్ లక్ష్మి నారాయణ, ప్రొఫెసర్ శివ రామ కృష్ణ ప్రసాద్, తోట శివ కుమార్, అడ్డగూడి వెంకటేశ్వర్లు, చాకిలం ఏకంబరం, వద్దిరాజు శర్వాణి, జూలూరు శ్రీనివాస్ రావు, నిమ్మల యుగంధర్, కేతిరెడ్డి విజేందర్ రెడ్డి, కర్రు ఓం ప్రకాష్, మేడిశెట్టి కుమారస్వామి, వడిచర్ల శ్రీనివాస్, కొక్కుల రాజేంద్ర ప్రసాద్, వద్దే రవీందర్, మాతృ మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అనంతరం అందరికి అన్న ప్రసాదం వితరణ జరిగింది.

# అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి

## ■ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి, విద్య, వైద్యం, అంతర్గత రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై వేగంగా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేసి, గిరిజనులు, పేదలు, బలహీన వర్గాలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. ఐటీడీఏ, ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా కూడా భాగస్వామిగా ఉన్నందున, గిరిజన గ్రామాల అభివృద్ధిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేయాలని, విద్యుత్, త్రాగునీరు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలు అందించాలని అన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మపేట గ్రామంలో 30 మంది గిరిజనుల భూసమస్యను తక్షణమే పరిష్కరించాలని, జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. దంతాలపల్లి గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డు సమస్యపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల్లికుదురు మండలంలో వర్షాల వల్ల చెరువుల కట్టలు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మత్తులపై పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను పరిశీలించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. గూడూరు మండలంలో ఉన్న అటవీ మరియు భూ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల మార్పులతో సంబంధం లేకుండా అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగించాలన్నారు. గ్రామస్థాయి నుండి కలెక్టర్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాటు దాతల సహాయంతో గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సుధఅర్ రాంనాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె. వీరబ్రహ్మాచారి, ఎన్పీడీసీఎల్ ఎస్.ఈ నరేష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తదితర రెవిన్యూ, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శ్రీలీలకు నిరాశ



తెలుగులో వరుస హిట్లతో అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల. బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ గా దూసుకుపోయింది ఈ ముద్దుగుమ్మ. ధమాకా సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ సినిమాలో తన ఎనర్జిటిక్ డ్యాన్సులతో అదరగొట్టింది. కానీ ఆ తర్వాత ఈ అమ్మడు ఖాతాలో అదే స్థాయిలో హిట్టు రావడం లేదు. కొన్నాళ్లుగా ఆమె చేస్తున్న ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతూనే ఉన్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్?ట్రార్డినరీ మ్యాన్ ఇలా శ్రీలీల నటించిన అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను నిరాశపరుస్తున్నాయి. ఆ తర్వాత వచ్చిన గుంటూరు కారం సినిమాతో ఓ హిట్ పడిరది. కానీ ఈ సినిమా శ్రీలీలకు అంతగా క్రేజ్ రాలేదు. ఇక గుంటూరు కారం సినిమా తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న శ్రీలీల.. ఇప్పుడు రాబిన్ హుడ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఈ సినిమా ఇటీవలే థియేటర్లలో రిలీజ్ రాగా.. మిశ్రమ స్పందన వచ్చింది. ఈ సినిమాతో శ్రీలీలకు మరోసారి నిరాశే ఎదురయ్యింది. నిజానికి ఈ మూవీలో ముందుగా రష్మిక చేయాల్సింది. కానీ డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో ఆమె స్థానంలోకి శ్రీలీల వచ్చింది. దీంతో ఇప్పుడు ఈ అమ్మడు ఖాతాలో మరో ఫ్లాపు వచ్చి చేరింది.




# మాలీవుడ్‌లో పోటాపోటీ

## మమ్ముట్టి మూవీకి పోటీగా బాసిల్ మూవీ

ఏప్రిల్ 10న తెలుగులోనే కాదు మాలీవుడ్‌లో కూడా భారీ పోటీ నెలకొబోతుంది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో తలపడబోతున్నాడు వర్సటైల్ యాక్టర్ బాసిల్ జోసెఫ్. డొమినిక్ ది లేడీ పర్స్ ఫ్లాప్ తర్వాత ఈ మలయాళ మెగాస్టార్ నుండి వస్తోన్న మూవీ 'భజూక. ఇటీవల విడుదల ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. గేమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న భజూక ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిరది. చివరకు ఏప్రిల్ 10న థియేటర్లలోకి తీసుకు వస్తున్నట్లు ప్రకటించారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో ఢీ అంటే ఢీ అంటున్నాడు ఈ యంగ్ హీరో కమ్ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్. సూక్ష్మదర్శినీ, పొన్మన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామన్స్ చూపించిన బాసిల్ ఈసారి వెరైటీ– గెటప్‌లో కనిపించబోతున్న మూవీ మరణమాస్. రీసెంట్లీ– సినిమా –ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. కామెడీ కమ్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోతుంది మరణమాస్. ఈ సినిమాకు ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు మరో మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ బ్రదర్స్. ఇప్పుడు ఈ సినిమాను కూడా ఏప్రిల్ 10నే థియేటర్లలోకి తీసుకువస్తున్నారు. ఏప్రిల్ 14న కేరళ విషు ఫెస్టివల్‌ను టార్గెట్ చేస్తూ ఈ రెండు బొమ్మలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఈ ఇద్దరికీ సినిమా హిట్టు కొట్టడం కీలకం కూడా. తొలుత.. మరణమాస్‌ను కేరళ కొత్త ఏడాదినే తీసుకురావాలని ఫస్ట్ అనుకున్నారు. కానీ లాంగ్ వీకెండ్ కూడా కలిసొచ్చే అంశం కావడంతో ఏప్రిల్ 10న రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు. మెగాస్టార్ వర్సెస్ యంగ్ హీరో పోటీలో ఎవరు విజేతలుగా నిలుస్తారో మరో వారం రోజుల్లో తెలుస్తుంది.

# ఇప్పుడు వర్కవుటయింది

## మ్యాడ్ స్క్వేర్ ... లడ్డూపాత్రలో విష్ణు

గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి వినోదం పంచిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం కూడా ఘన విజయం సాధించింది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో నాగవంశీ నిర్మాతగా చేసిన మ్యాడ్ 2 మూవీ మార్చి 28న విడుదల చేశారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కించిన 75 కోట్లకు పైగా వసూళ్లు కలెక్ట్ చేసి 100 కోట్ల క్లబ్లో చేరే దిశగా అడుగులు వేస్తోంది.నార్నె నితిన్, సంతోష్ శోభన్, రామ్ నితిన్,విష్ణు లు కీలక పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్‌కి మంచి ఆదరణ లభిస్తుంది. అయితే మ్యాడ్ స్క్వేర్ చిత్రం లడ్డు గాడి పాత్ర చుట్టే తిరుగుతుంది. లడ్డు గాడి పాత్రలో విష్ణు అనే నటుడు నటించారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాల్లో లడ్డు పాత్ర బాగుంటుంది. లడ్డు పాత్రలో నటించిన విష్ణు అందరిని పడి పడి నవ్వేలా చేశారు. రెండు సినిమాల్లోనూ ఇతని పాత్ర బాగా వర్కౌట్ అయింది. అయితే ఇతను ఎప్పటుంచో సినిమాల్లో ఉండగా, మ్యాడ్ చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. విష్ణు కూడా విజయ్ దేవరకొండ, తరుణ్ భాస్కర్, రాహుల్ రామకృష్ణ బ్యాచ్. తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన సైన్మా షార్ట్ ఫిలిం లో నటించి మెప్పించాడు. అంతేకాదండోయ్ విజయ్ దేవరకొండ చదివిన డిగ్రీ కాలేజీలో విజయ్ కి సబ్ జూనియర్ లడ్డు పాత్ర పోషించిన విష్ణు. విజయ్ దేవరకొండ ఆయన చేసిన టాక్సీవాలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఈ విషయాన్ని చెప్పాడు. ఇతని పేరు విష్ణు. నా కాలేజీలో సబ్ జూనియర్. నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడు ఇతను డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అయితే మేం కాలేజీ రోజుల్లో ఉన్న సమయంలో విష్ణు ఏం చేయాలి ఎలా చేయాలి అని ఎక్కువగా ఆలోచిస్తూ ఉండేవాడు. అప్పటికే మంచి ఫోటోగ్రాఫర్ అయిన విష్ణు.. అందరిని బాగా నవ్విస్తూ ఉండేవాడు. అలా నాకు మంచి ఫ్రెండ్ అయ్యాడు. నేను నేను యాక్టర్ అయ్యాక విష్ణు టాక్సీవాలా సినిమాలో ఒక రోల్ కి పర్ఫెక్ట్ సెట్ అవుతాడు అనిపించి అవకాశం ఇచ్చాము.. లైఫ్ లో బాగా సెటిల్ అవుతాడు అని విజయ్ దేవరకొండ అప్పుడే చెప్పుకొచ్చాడు. విజయ్ చెప్పినట్టే విష్ణు ఇప్పుడు అప్రతిహతంగా సినిమాల్లో దూసుకుపోతున్నాడు. విష్ణు తొలుత షార్ట్ ఫిలిమ్స్‌లో నటించగా, ఆ తర్వాత ట్యాక్సీవాలా సినిమాతో నటుడిగా వెండితెరకి పరిచయం అయ్యాడు. అనంతరం రామన్న యూత్, మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్, కీడా కోలా, హ్యాపీ ఎండిరగ్, సరిపోదా శనివారం, డార్లింగ్, మా నాన్న సూపర్ హీరో.. ఇలా అనేక సినిమాల్లో కమెడియన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి ప్రేక్షకులని ఎంతగానో అలరించాడు. మ్యాడ్ సినిమాకి గాను లడ్డుకి ఫిలిం ఫేర్ అవార్డ్ కూడా దక్కింది. డిగ్రీ చదువుతున్నప్పటి నంచి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ తో ప్రయాణం మొదలుపెట్టి ఇప్పుడు కమెడీయన్‌గా అదరగొడుతున్నాడు..






# పెద్ది మూవీ నుంచి రాంచరణ్ ఫస్ట్ లుక్

గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టార్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం శ్రీరామినవమి కానుకగా స్పెషల్ అప్‌డేట్‌ను ఇవ్వబోతున్నట్లు– ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ షాట్ ను శ్రీరామి నవమి కానుకగా విడుదల చేయనున్నట్లు– ప్రకటించింది. ఈ విషయం తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్ పాత్రలో నటిస్తున్నాడు.

### బుచ్చిబాబుకు హనుమాన్ చాలీసా బహుమతి

కాగా చరణ్ బర్త్ డే నాడు తన శ్రేయోభిలాషులకు ప్రత్యేక కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ నటిస్తున్న పెద్ది చిత్ర దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ దంపతులు 'హనుమాన్ చాలీసా పుస్తకాన్ని, హనుమంతుడి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ప్రియమైన బుచ్చి బాబు 'నా మనసులో నీకెప్పుడూ ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆ హనుమంతుడి ఆశీస్సులు నీపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని రాసిన లెటర్ ను జత చేస్తూ, శ్రీరాముల వారి పాదుకలను దర్శకుడు బుచ్చిబాబుకు పంపారు చరణ్ దంపతులు.

# మెరుగైన వైద్యం అందించాలి

- **రోగులకు డాక్టర్లపై నమ్మకం కల్పించాలి**
- **వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి**
- **పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**



**వరంగల్ వాయిస్, ములుగు :** పలు రకాల వ్యాధులతో బాధపడుతూ వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ సమావేశమయ్యారు. జిల్లాలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పీహెచ్ సీల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలనే దేవుళ్లుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేలా ప్రేమ, ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు డాక్టర్లను దేవుళ్లుగా భావిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్. మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మందుల కొరత ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రేమ్ సింగ్, గైనకాలజిస్టులు, ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, ఛాతి, వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చర్మ వైద్య నిపుణులు, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.



### నష్ట పరిహారం అందిస్తాం..

గోవిందరావుపేట మండలంలోని అమృతండా, లక్ష్మీపూర్, కర్లపల్లి, చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను మంత్రి సీతక్క శుక్రవారం పరిశీలించారు. గురువారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయిందని, వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## పుష్-పుల్‌ను.. వరంగల్ నుంచి నడపండి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పుష్–పుల్ రైలును వరంగల్ నుంచి హైదరాబాద్ వరకు నడపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో ఉన్న కడియం కావ్య శుక్రవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వరంగల్ నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు, కార్మికులు పుష్–పుల్ పైనే ఎక్కువగా ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వరంగల్ నుంచి హైదరాబాద్ మార్గంలో నడిచే చాలా ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లలో సాధారణ కంపార్ట్‌మెంట్లు కిక్కిరిసి ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. దీంతో ప్రయాణికులు ఆర్టీసీని ఆశ్రయించడంతో ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వరంగల్–హైదరాబాద్ మధ్య పుష్–పుల్ లోకల్ రైలు సర్వీసును తక్షణమే ప్రారంభించడంతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం బోగీల సంఖ్యను పెంచాలని కడియం కావ్య అభ్యర్థించారు. ప్రస్తుతం కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేయాలని ఆమె కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

## వరంగల్ కోర్టుకు బాంబు బెదిరింపు

- **అప్రమత్తమైన పోలీసులు, ముమ్మర తనిఖీలు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా కోర్టులో బాంబు కలకలం రేగింది. కోర్టులో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం జిల్లా జడ్జికి మెయిల్ పంపడంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అప్రమత్తమైన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అక్కడకు చేరుకుని కోర్టు ప్రాంగణంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మొత్తం మూడు బాంబ్ స్క్వాడ్ బృందాలు ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అనుమానితులను ప్రశ్నించారు. అయితే ఈరోజు ఉదయం 9 గంటలకు జడ్జికి మూడు సార్లు ఆగంతకులు కాల్ చేసినట్లు తెలుస్తోంది. జడ్జి ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో మెయిల్ పెట్టినట్లు సమాచారం. అయితే ఎక్కడా కూడా బాంబు ఉన్నవాళ్లు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే తమిళనాడు నుంచి ఈ మెయిల్ వచ్చినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి మూలాలు పెకిలించండి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**
- **పరకాల పోలీస్ స్టేషన్ సందర్శన**





**వరంగల్ వాయిస్, క్రైం :** గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందించేవాడితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం నిర్వహించారు. ముందుగా సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ కు పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతంగా కలుసుకోవడం లేదా పరిసరాల్లో ఉండే వారి నుంచి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని, ఆస్తి నేరాలకు సంబంధించి అధికారులు జైలు నుంచి విడుదలయ్యే నిందితుల సమాచారాన్ని సేకరించాలని, ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్‌లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ పోలీసులతో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుంచి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏఎస్పీ మనాన్‌భట్, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసీపీలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

### పరకాల పోలీస్ స్టేషన్లో తనిఖీలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం పరకాల డివిజన్ పరిధిలోని పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఆయన స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతరం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్స్‌పెక్టర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com